ఈకాలం
THE HONEST TELUGU DAILY

ఈకాలం

నైపుణ్యం పెంపుదలపై ప్రత్యేకదృష్టి

యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతిప్రణాళికలో భాగంగా మంగళవారం జడ్పి సమావేశ మందిరంలో యువతకు కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఈకాలం | న్యూస్ Nukala Devender

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని, యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. జీవితంలో ఎప్పుడూ 'ప్లాన్-బి' సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఉట్నూరు ATC, ఐటిఐలలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టాటా మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీల్లో ఉచిత వసతితో పాటు రూ.17,000 ప్రారంభ వేతనంతో ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. అనంతరం జిల్లా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పోస్టర్‌ను ఆవిష్కరించారు. తదుపరి యువత నైపుణ్య శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్న ప్రతినిధులను, అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సదస్సులో డివైఎస్ఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, ఉట్నూరు, ఆదిలాబాదు ATC ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, శ్రీనివాస్, బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, NTT డేటా ప్రతినిధి మల్లికార్జున్, కళా అకాడమీ లెక్చరర్ వైష్ణవి, ఎన్‌లాప్స్ ఇండియా ప్రతినిధి ప్రణవి, యువతీ యువకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.